WBCL12-2-2-TE

# కృపా ప్రయాణము - కార్యక్రమము 2

**అనౌన్సర్:** నేడు ద జాస్ ఆంకర్ బర్గ్ షోలో, దేవుని కృపను అనుభవిస్తూ ప్రతి రోజు ఎలా గడపగలవు?

**డా. వైనే ఏ. బార్బర్:** కొన్ని రోజులు నేను లేచినప్పుడు, జాస్, నేను మీతో సత్యాన్ని ఒప్పుకుంటున్నాను, నేను క్రైస్తవుడనుగా కూడా అనుకోను. అలాంటి వాళ్లలో ఒకరుగా ఉండటానికి కూడా నేను ప్రయత్నించటంలేదు. నా ఉద్దేశము, అలాగే నేను పొద్దునే లేస్తాను. "ప్రభువా, నేను దొంగిలించలేదు, పాపపు ఆలోచనలు నాకు లేవు. నేను అబద్ధమాడలేదు, మోసగించలేదు, కాని నేను మంచమును దిగాలనుకుంటున్నాను" అన్న వృద్ధుని యొక్క మాటలను మీరు వైనే ఉంటారు.

దేవుడు నన్ను చేయమని చెప్పినది చేయగల సామర్థ్యము నాకు లేదు. నేను క్రైస్తవ జీవితాన్ని జీవించలేను. కనుక నన్ను బలపర్చడానికి, నా నుండి నీవు ఆశీస్తునట్లుగా నివసించడానికి కావలసిన బలమునిచ్చి సమర్థునిగా చేయడానికి నాలో ఒకరు నివసించాలి.

**అనౌన్సర్:** నేటి మన అతిథి సభలలో ప్రసంగీకుడు, రచయిత మరియు పాస్టరు డా. వైనే బార్బర్, చిటగాంగ్ టేనస్సీలోని వుడ్లాండ్ పార్క్ బాప్టిస్టు సంఘు కాపరి.

**డా. వైనే ఏ. బార్బర్:** ఆయన మనలో నివసించి మననుండి ఆశించు వాటన్నిటిలా జీవించుటకు బలపరుస్తాడు. అదే శుభవార్త. అదే సువార్తలోని అందమైన విషయము. అది రక్షణ దగ్గరే ఆగిపోదు. అది ప్రారంభము. క్రీస్తు మనలో నివసించడానికి వచ్చును. ఆయన మన నిత్య జీవము. ఆయనే మన జీవము అదే

ప్రజలు అర్థము చేసుకోవాలి. అదే రీతిగా నీవాయను అందుకున్నావు, అదే రీతిగా నీవు ప్రవర్తించు. ఆయన యందు నమ్మిక యుంచుము.

అనౌన్సర్: ఈ ప్రత్యేకమైన ద జాస్ ఆంకర్ బర్గ్ షో చూడటానికి మిమ్మును ఆహ్వానిస్తున్నాము.

*****

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మా కార్యక్రమానికి స్వాగతం. మనము డా. వైనే బార్బర్ తో మాట్లాడుతున్నాము. క్రైస్తవులను ప్రోత్సహించడములో ఈయనే గొప్ప అని నా ఉద్దేశము. మరియు మీదికూడా అనుకుంటాను. మీరు విసిగిపోయారు. మీ జీవితమంతా క్రైస్తవ జీవితమును జీవించడాన్ని గురించిన ప్రసంగాలు విన్నారు. ఎలాగున జీవిచాలని మీకు తెలిసినంతగా జీవించడానికి ప్రయత్నించారు కాను పూర్తిగా ఓడిపోయారు; కనుక క్రైస్తవ జీవితమును అలసట లేకుండా గడిపేస్తూ దీనిలో సంతోషమే లేదనుకుంటున్నావు. మీరనొచ్చు, "నేనేదో కోల్పోతున్నాను వైనే". మీకుకూడా ఇలాంటి స్థితి ఎదురయింది. అదెలానో మాకు చెప్పండి.

డా. వైనే ఏ. బార్బర్: నిజముగా చెప్పాలనంటే, ఒక పాస్టరుగా నేనెంతో విసిగిపోయాను. నేను అందరి అవసరతలను తీర్చలేను. నేను వాటన్నిటినీ చేయలేనని అనిపిస్తుంటుంది. నేను అందరినీ ఒప్పించలేను. కాని తర్వాత దేవుని వాక్యము నాకు వివరించింది, నన్ను కలిగియున్నదేమిటో తెలుసుకోనవసరంలేదు. అదెలా ఉటుందంటే బాంకు కాతాలో లక్షల డబ్బులు ఉన్నా అవి నీవే సంగతి మనకు తెలియనట్లుగా ఉటుంది. దేవుడు నాకిచ్చిన ఆశీర్వాదములను నేనర్థము చేసుకోలేదు. నిజానికి, మనుమది ఆలోచిస్తే మన కార్యక్రమాన్ని చూస్తున్న అనేకులకు పౌలు ఈ విషయాలను తత్వజ్ఞానముతో నిండుకున్న ప్రజలకు

వ్రాయడములేదని అర్థముచేసుకోవాలి. మరియు ఒక పెద్ద సంఘమును నడిపిస్తున్న పాస్టరుకు వ్రాయడములేదు. దీనిని నాయనా సామాన్య ప్రజలకు భిన్న పత్రికలలో వ్రాస్తున్నాడు, ఎఫెస్సీయులకు మరియు కొరింథీయులకు. మరియు వీటన్నిటిని వివరించడము చాలా అద్భుతము. ఆయనీ పదమును వాడుతున్నాడు, "మనం, మనం, మనం, మనం", ఆయన కాదు, అపోస్తలులు కాదు, మనమందరమూ. దేవునికి పక్షపాతములేదు. ఆయన కేవలము విశ్వాసమునే ఘనపరుస్తాడు మరియు మనమాయనపై నమ్మిక యుంచగలిగితే, మనము దానిలోనికి ప్రవేశించగలము.

మంచిది, ఒక వ్యక్తి ఉన్నాడు - నాకు బట్టలను కొనడానికి వెళ్ళటము ఇష్టంలేదు, నాకస్సలు ఇష్టములేదు; నా ఉద్దేశము, నేను నా పళ్ళను బాగుచేయించు కుంటాను కానీ బట్టలు కొనడానికి వెళ్ళను. నా ఎత్తు 6'6" మరియు నాకు సరిపోయే బట్టలు దొరకడము చాలా కష్టము. నా భార్య ఒకసారి నాతో మాట్లాడి అంది. ఆమెమందంటే, "నీవు వెళ్లి కొన్ని బట్టలు కొనుక్కోవాలి". మేము ఇద్దరమూ దుకాణానికి వెళ్ళాము. అక్కడ ప్రత్యేకముగా పెద్ద మరియు పొడుగైనవారికి బట్టలు కలవు. లోపలి వెళ్ళాము, అకస్మాత్తుగా ఒకవ్యక్తి నాదగ్గరకు వచ్చాడక్కడ. ఆయనకు ఎక్కడికి వెళ్ళాలోకూడా తెలియదు, ఆమెకుకూడా తెలియదు.ఆయన నాదగ్గరకు వచ్చి అన్నాడు, "మీరు పైనే బార్బర్ కదా, మీరేనా అన్నాడు". నేనన్నాను, "అవునండి". దానికాయన, "మీరొకటి తెలుసుకోవాలిక్కడ". అందుకు నేను "అదేమిటి? అన్నాను". మీమాటలు నన్నెంతో ఆశీర్వదించాయి. దానికి నేను సరే అనుకున్నాను, ఆసమయములో నేను సంఘకాపరిగా ఉన్న మందిరములో మీరు సభ్యులా? అందుకాయన లేదు, నేను మిమ్మల్ని టి. వి. లో చూసాను అన్నాడు. అయితే, నేను చెప్పిన వాటిలో మిమ్మును ఆశీర్వదించిన విషయమేమిటి? అన్నాను. దానికాయన, "మీరు యేసు ఒక మనిషిలోకి వచ్చి జీవించుటకు గురించి చెబుతూనే ఉంటారు, తన పరిశుద్ధాత్మగా ఒక వ్యక్తిలో అన్నాడు". దానిని

తెలుసుకోవాలనే కుతూహలం నాకెంతో కలిగింది కానీ అర్ధం చేసుకోలేక పోయా అన్నాడు. తర్వాత అతను, "మరొక విషయం, నేను పెద్ద మరియు పొడుగువాళ్లకై ప్రత్యేక స్థలము కేటాయించా నన్నాడు". నేనా స్థలాన్ని ఆహ్, చూస్తున్నా ననుకున్నాను. అయితే డయానా, నా భార్య అదృశ్యమైపోయింది.

అక్కడికి తిరిగివచ్చి అన్నాడు, "మీరిది నాకు వివరిస్తారా?". అతడు మనము వేసుకునివంటి సూటు మరియు టై కట్టుకున్నాడు, అయితే నేనన్నాను, "మీ కోటు నేను తీసుకోవచ్చా". దాని కథను, "ఇక్కడ మీకు దానితో అవసరమేమున్నది? అన్నాడు" అప్పుడు, "మీరడిగారు కనుక, నేను మీకు వివరించగలనేమో ప్రయత్నిస్తాను అన్నాను". అతడు అది తీసి. "మీరిది కొన్నప్పుడు అది మీకెక్కడ దొరికింది అన్నాను". అప్పుడతడు, "మీ ఉద్దేశమేమిటి? ఇదొక దుకాణంలో దొరికింది అన్నాడు". అందుకు నేను, "లేదు, లేదు, లేదు, లేదు, దుకాణంలో ఇదెక్కడ ఉన్నది అన్నాను". ఒక హేంగరుకు వేలాడుతున్నది అన్నాడు. దానికి, "మంచిది, ఇక్కడికి వెళదాము అన్నాను". అప్పుడు ఒక హేంగరును తీసుకొని దీనిని దానిపై వేలాడ దీసాను. తర్వాత అన్నాను, "ఇప్పుడు, ముందొక సారి ఉపయోగించబడింది అవునుకదా?" అప్పుడతడు, "మీరేమి మాట్లాడుతున్నారు అన్నాడు". ఈ కోటు చెడిపోవటానికి మరియు హేంగరుపై చెడిపోయేంతగా ఎండిపోవడానికి నిరాంయించబడింది, ఎవరైనా దానిని ఉపయోగించుకోడానికి తీసుకునేంత వరకు అన్నాను. తనకు తాను సహాయపడలేదు. అది నిజమేనా?. అవును, నిజమే.

నేనున్నాను, "నీకది దొరికినప్పుడు ఏమి చేసావు?" దానికై నీవెంత చెల్లించావు? దానికతను, "అబ్బో దానికై నేనిక్కడ పనిచేస్తానని ఒప్పందంపై చేసాను అన్నాడు". అందుకు, "అలాగా, అప్పుడు నీవు తప్పకుండా దాని వెలకన్నా ఎక్కువే చెల్లించి ఉంటావు" అన్నాను. బట్టలమ్మేవారు ఒక రోజు దేవుని ఎదుట నిలబడతారు. - దానికతను, "అవును నిజమే" అన్నాడు. అంటే దానర్థం, కోటు నీదగ్గరకు రాలేదు. నీవే కొటుదగ్గరకు వెళ్ళావు

మరియు ఆ కొట్టుకు ఎక్కువ వెలను చెల్లించావు అన్నాను. మిగిలిన వారందరి కన్నులలో దానికంత విలువ ఉండదు, కాని నీవు దానికి అసరమైన దానికన్నా ఎక్కువ వేళా చెల్లించావు". దానికతను, "అవును చెల్లించానన్నాడు". అందుకు నేను సరే అన్నాను. నేను హేంగరుపైనుండి తీసాను. "ఈ కోటు ఇప్పుడు మీదేనా అన్నాను". అందుకతను అవునన్నాడు. అది తనంతటికి చెందిందా లేక మీదా. దానికతను, చాలా అమాయకంగా అన్నాడు - అతడందుకు, "అది తనంతట తనకు చెందినది కాదు అది వెలపెట్టి కొనబడినది అన్నాడు". అతడు పౌలు కొరింథీ పత్రికలో చెప్పిన ఏప్ మాటలను చెప్పాడు. తర్వాత అతడు నావైపు చూసన్నాడు, "ఇది వాక్యంలో ఉందికదా?" అది నిజమే, చెప్పండి, చెప్పండి అన్నాను".

నేనన్నాను, "ఇప్పుడు", నేనా కోటు పైకెత్తి పట్టుకుని అన్నాను, "ఈ కోటు తనంతట తానేమైనా చేయగలదా?" దాని కతను మీఉద్దేశమేమిటి? అన్నాడు. అప్పుడు నేను, "ఇప్పుడు ఒక కోరుకున్న ఒక చేతితో నా వైపు తిరిగి అతడు చేసినదానికంతా నన్నభినందించమని చెప్పండన్నాను." దానికతను కోటు తనతత తానేమీ చేయలేదు అన్నాడు. అందుకునేనన్నది "వోయిలా!" అని, మీకోటు వేసుకోండన్నాను. అతడు కొటువేసుకుని అన్నాడు, "ఒక నిమిషం ఆగండి. ఈ కోటుతో చేయించడానికి ఉన్న ఒకేఒక మార్గము నేనా కోటులోకి వెళ్ళడము". మీకిప్పుడు అర్థమయింది అన్నాను. దానికతను నేనిప్పుడు చూస్తున్నా నన్నాడు. నేనన్నాను, ఇప్పుడు ఆ కోటు చేతిని పైకెత్తమనండి. ఓహ్! అతడా చేసినప్పుడు అన్నాను, "చూడండి, ఇది కోటును గురించి కాదు, ఆ కోటులోనున్న జీవమును గురించి".

అయితే నన్ను బాగా తాకినా దిదే, జాస్, నాలో నివసించేదెవరో నాకర్థము కాలేదు. నేనెవరి వారినో అర్థముచేసుకోలేదు. ఆయనెవరో తెలుసుకోలేదు. నాకు కొదువుగా ఉన్న వన్నియూ, నేను చేయడానికి

అవసరమైన బలమును ఇవ్వడానికి ఆయన నాలో నివసించడానికి వచ్చెను. మరియు నాకు లేఖనములో దొరికిన బోధ ఇదే. అందుకే పౌలు జీవితము పూర్తిగా మారిపోయింది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : "ఈ శీర్షికలోని మొదటి కొన్ని కార్యక్రమాలను మేము చూడలేకపోయామని" చెప్పే వారు కొందరున్నారు. గత వారపు విషయాలను గుర్తుచేసుకోడానికి ఎఫెస్సీయులతో ప్రారంబిద్దాము. వీరందరో తెలుస్కోవలసినదేమిటని మీ ఉద్దేశము, ఎందుకంటే ఇది బైబిలు ఆదారితమని వారికి తెలియాలి, మరియు వారి బైబిలులో ఇదెక్కడున్నదో వారికి తెలియాలి, ఎందుకంటే వారేమంటున్నారంటే, "అవునే, నేనిదివరకు నేను వినలేదు", మరియు మీకు తెలుసా, మనము యేసు గురించి మాట్లాడుతున్నాము. అవును, ఆయన జీవించినప్పుడు పరిపూర్ణ జీవితము జీవించాడు. ఆయన ఒక్క పాపమైనా చేయలేదు. ఆయన శక్తిని కలిగియున్నాడు. అదెలా చేయాలో ఆయనకు తెలుసు. ఆ యేసు మనలో నివసించడానికి వచ్చాడు, మరియు ఆయన మనలోకి వచ్చులాగున మనలను విడిపించడానికి మరియు మన పాపములు క్షమించబడటానికి దేవుడతనిని సిలువలోనికి పంపించి యున్నాడు. మనలోపల జీవమును కలిగియున్నాము కాని ఆ జీవమును ఎలా ఉపయోగించుకోవాలో మనకు తెలియదు. మనద్వారా క్రీస్తు జీవించులా ఎలా ప్రవర్తించాలో మనకు తెలియదు. అదే మనము ఎఫెస్సీ పత్రికలోనుండి గమనిస్తున్నాము, కనుక మనమెక్కడున్నామో కొద్దిగా గుర్తుచేసుకోవడము.

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, నిజముగా ప్రార్థన ప్రారంభించవలసిన స్థలము. పౌలు చెబుతున్నది ఎఫెస్సీ 3:14 లో, "ఈ హేతువుచేత... ఆ తండ్రియెదుట నేను మోకాళ్లూని" దానికి గల కారణమేమిటి, పౌలు? "పరలోకమునందును, భూమిమీదను ఉన్న ప్రతి కుటుంబము ఏ తండ్రినిబట్టి కుటుంబమని పిలువబడుచున్నదో" దాని తర్వాత విజ్ఞాపన ఉన్నది, "మీరు అంతరంగ పురుషునియందు శక్తికలిగి ఆయన

ఆత్మ వలన బలపరచబడునట్లుగాను, తన మహిమైశ్వ ర్యముచొప్పున మీకు దయచేయవలెననియు,"

ఇప్పుడు, బలపరచబడునట్లనే పదమునకు అర్ధము బలము కలిగియుండుట. అది వేణువంతనే నేను పూర్తిగా ఓడిపోయానని చెబుతున్నది. దేవుడు నన్ను చేయమని చేయడానికి నాకు సామర్ధ్యము లేదు. క్రైస్తవ జీవితము నేను జీవించలేను. కనుక నన్ను బలపర్చడానికి, సామర్ధ్యమియ్యడానికి, నానుండి ఆయన ఆశించేది చేయించడానికి కావలసిన బలమియ్యడానికి మరొక నాలో నివసించును. అందుకే ఆయన చెబుతున్నాడు, "మీరు బలపర్చ బడునట్లుగా" మరియు  నిజానికి ఆ అగునట్లుగా అనే పాదముయొక్క బరువెంతో మనము మాట్లాడుకుని యున్నాము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును, మీదగ్గర రెండు గ్రీకు పదాలున్నవి. మీదగ్గర ఎక్ ఉన్నది మరియు కాటా అనే పదాలున్నవి, అయితే ఇక్కడి పదము కాటా. అయితే కొన్ని తర్జుమాలలో ఇది తప్పుగా వ్రాయబడింది. దానిలోని తేడా ఏమిటి?

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, దానికి బదులుగా లోనుండి అన్నారు. అదెలా ఉందంటే, నాదగ్గర మిలియనుల డాలర్లు ఉండి మీకు కొంత డబ్బివ్వాలని అనుకుంటే, అప్పుడు నా ఐశ్వర్యములోనుండి ఇవ్వాలనుకోరు కాని నా ఐశ్వర్యము ప్రకారముగా ఇవ్వాలనుకుంటారు. కనుక నేను కలిగియున్న వాటిని నా బహుమానము చూపించాలి. అది కచ్చితంగా, ఆయన చేసినదదే. కనుక మనలో నివసిస్తున్న దెవరో మనలో కనిపించాలి. దానినాయన అంతరంగ పురుషుడు అంటున్నాడు. కనుక మనమెక్కడ మాట్లాడుతున్నది శారీరక బలమును గురించి మాత్రమే కాక దానిని మించి ఆత్మీయ బలమును, దైవిక సామర్ధ్యమును గురించి మాట్లాడుతున్నాము.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది, ఈ రోజు ఏది మాకు వివరించనున్నారు?

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, ఆయన మనకిచ్చిన కొంత ఐశ్వర్యమును ఒక్కసారి చూడమంటున్నాను. మానమొక దంపతులను చూసాము. మరియు మొదటి వచనంలో; మనమందరమూ పరిశుద్ధులమని చూసాము. నాకది బాగా నచ్చింది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : అవును, మరియు దానిని ప్రజలు నిజముగా విశ్వసించరు, ఎందుకంటే వారు ప్రభువును అంగీకరించిన తర్వాత కూడా వారి జీవితములో ఎంతో పాపము చేటుచేసుకుంది, వారంటారు, "కమాన్, మీరు నాగురించి మాట్లాడుతున్నారా?"

**డా. వైనే ఏ. బార్బర్:** కచ్చితంగా; మనము వాటినే మాట్లాడుతున్నాము...

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : ఎందుకు?

**డా. వైనే ఏ. బార్బర్:**... వారే విశ్వాసులైతే. ఎందుకంటే మనము క్రీస్తును అంగీకరించి నప్పుడు, మనమిది ఆయనలో కలిగియున్నాము. మొదటిగా, క్షమాపణ. దేనికొరకు? భూతకాల పాపములు, ప్రస్తుత పాపములు భవిష్యత్ పాపములకు. అవి ఇప్పిటికే క్షమించబడినవి. ఆయన కోరుతున్నదేమిటని లెక్కించనవసరము లేదు, ఎందుకంటే మనకొరకు యేసు లెక్కించివేశాడు. కాని మనదేమిటనే వాటిని లెక్కించడానిని మనం నేర్చుకోవాలి. పరిశుద్ధులంటే ఎవరనే ఆయన ఉద్దేశము కొరకే మనము ప్రత్యేకించబడినాము. మీరు పరిశుద్ధ యోహాను, నేను పరిశుద్ధ వైనే, ఎందుకనగా మనమందరమూ ఆయన ఉద్దేశము కొరకు ప్రత్యేకించబడినవారము. నీవు మరియు నేను ఉండటానికి ఒకేఒక కారణము ఆయనను మహిమపర్చుటకు.

డా. జాస్ ఆంకర్ బర్గ్:    : సరే. బూత వర్తమాన మరియు భవిష్యత్ పాపము తీసివేయబడితే, మరియు ప్రస్తుతము నా జీవితములోని పాపము విషయమేమిటి?

డా. వైనే ఏ. బార్బర్: మంచిది, దానర్థమేమంటే ఆయనకు ముందే నేను తిరిగి రావాలి. అందుకే మనము ఒప్పుకుంటాము; మనదగ్గరలేనిది పొందుకోవడము కాదు, కాని మనము కలిగియున్న వాటి ప్రకారము జీవించడము. కాని దానిలో రెండవ విషయమున్నది; మనకు కావలసిన క్షమాపణ పొందుకొనుట కాదు, మన నడకలో శుద్ధత అది ప్రతి రోజు స్వచ్ఛముగా ఆయనతో మన సన్నిహిత సంబంధము నూతన పర్చబడుతుంది. ఎందుకనగా నీవు మరియు నేను సహోదరులమౌతాము- మరియు మనము ఆత్మీయముగా సహోదరులము - కాని మన భౌతిక సహోదరులమైతే మనము వేరైపోతాము సాన్నిహిత్యము ఉండవు. సంబంధ ముంటుంది కానీ సాన్నిహిత్యముండదు.

కనుకనే మనము ఎప్పుడూ ఒప్పుకుంటుంటాము. నిజానికి, మన శరీరము యొక్క బలహీనత తెలుసుకోడానికి అది దేవుడు చేసిన అద్భుతమైన రూపకల్పననుకుంటాను. నేను పాపములు ఎంత ఒప్పుకుంటే అంతగా దేవుని కృపను మరియు ఆయన దేనినుండి నన్ను విడిపించాడో మరియు ఆయన నా జీవితములో ఎలాంటి నూతన క్రియను చేయనున్నాడో అర్థము చేసుకుంటాను.

డా. జాస్ ఆంకర్ బర్గ్:    : తర్వాత ఏమిటి?

డా. వైనే ఏ. బార్బర్: మంచిది, మనమెంత ప్రత్యేకమైనవారమో ఆయన చూపిస్తున్నాడు. నేను ఆదివారం మధ్యాహ్నం ఫ్లాగ్ ఫుట్బాల్ ఆడేవాడిని. ఇది ఒప్పుకోవడం నాకిష్టము లేదు, కాని నేను ఆ ఫ్లాగ్ ని నా బెల్టుకే కట్టుకునేవాడిని, నిజానికీ అదలా చేయకూడదు. కాని నేను ఉన్నత పాఠశాలలో ఉన్నప్పుడు ఎన్నోకోబడిన

చివరి వాడను, ఎందుకంటే నేనలా ఉండేవాడిని, పొడవుగా, పెద్ద గుంపుతో మరియు ఎవ్వరి మాట వినకుండా. ఇతరులతో కలిసి ఉండవలసిని స్థితి పార్థి 30 నిమిషాలకు వస్తుంది కాని నేనుండేవాడను కాను. కనుక ఎంచబడిన వారిలో నేనే చివరివాడుగా ఉన్నాను. ఇలా నా స్నేహితులే నన్ను తృణీకారించుట నన్నెంతో కృంగదీసింది.

అతడంటాడు, "లోకమునకు పునాదులు వేయబడక ముందే ఆయన క్రీస్తులో మనలను ఏర్పరుచుకున్నాడు". మీకు తెలుసా, ఈ విషయముపై విభేదించే తత్వవేత్తలు చాలామంది ఉన్నారు. నాకైతే ఇది చాలా సులువైనది: ఆయన నన్ను తృణీకరించలేదు. ఆయనచే నేను తృణీకరించబడలేదు. ఈ లోకములో తృణీకరణ ఉంటుంది, కాని క్రీస్తులో లేదు, ఎందుకంటే ఆయన ఇప్పటికే తన ప్రేమను చూపించి నిరూపించుకున్నాడు. ఆయన రోమా పత్రికలో చెబుతున్నాడు, మనమింకనూ శత్రువులమై యుండగా ఆయన మనకొరకు చెనిపోవుటకు వచ్చెను. నశించి పోయిన వారముగా మనము దేవునికి శత్రువులము, కాని ఆయన మనకొరకు చెనిపోయేంతగా ప్రేమించాడు, మరియు ఇది నిరూపించబడిన సత్యము. కనుక ఇప్పుడాయన నన్నేర్పరుచుకున్నాడు; నన్నంగీకరించాడు. నీమట్టుకు నేను దీనిలో సౌలభ్యతను చూస్తున్నాను, ప్రజలు కలిగియున్న తత్వ పరమైన భేదములు కాదు.

తర్వాత ఐదవ వచనంలో చూస్తే, "మనలను ముందుగా నిర్ణయించుకొనెను". ఇది దేవుని వాక్యము. ఆయన మనకొరకు ఒకదానిని సిద్ధము చేసాడు, అదేమిటంటే కుమారులుగా దత్తత తీసుకొనుట. ఇక్కడి పదము హుయోథెసియా, అంటే అర్థము దేవుని కుటుంబములో చేర్చబడటానికై ప్రత్యేకించుట. ఇప్పుడు, దీనిని మరలా సరై దృష్టితో చూడాలి. నా ప్రతి రోజు దినచర్యను చూస్తున్నాను. నేను కొన్ని ఉదయములు మేలుకొని, జాస్, నీకు నేను నిజమును చెబుతున్నాను, నేను క్రైస్తవుడనని కూడా అనిపించదు నాకు. అలా ఉండటానికి

కూడా నాకస్సలు ఇష్టము కలుగదు. నా ఉద్దేశము, అలా నేను నిద్రనుండి లేస్తుంటాను. ప్రభువా, నేను దొంగిలించలేదు. నాలో కామ వాంఛలు లేవు. నేనెవ్వరికీ అబద్ధము చెప్పలేదు. నేనెవరినీ మోసగించలేదు, కాని నేనిప్పుడు మంచము దిగనై యున్నాను. మీరు నన్ను కొద్దిగా మార్చగలరా అని చెప్పిన వృద్ధిని మాటలు మీరు వినియుంటారు.

కాని తిరిగి రావడము చాలా ప్రశస్తము, క్రీస్తులో మనమెవరమనే దగ్గరకు కాదు, నాకది ఇష్టములేదు, కాని క్రీస్తులో మనమెవరై యున్నారనేది. మరియు మనలో ఆయన ఎవరనేది, కాని ఆయన కొరకు మనమేమై యున్నామనేది కాదు. మరియు ఒక సామాన్య క్రైస్తవుడు క్రైస్తవ జీవితము తానే జీవించాలనుకుని ప్రయత్నించి ఓడిపోయి; ఇలా చేసి అది కూడా ఉపయోగ పడదని అర్థము చేసుకుంటాడని అనుకుంటున్నాను. ఇప్పుడాతడు నిరాశా పూరిత స్థానమునకు చేరుకుంటాడు, అయితే దీనిని ఆశీర్వాద నిరాశా పూర్తిత స్థితి అంటాను. నాకు నేను చివరి స్థితికి చేరుకున్నప్పుడు మరియు ఇక నేనిది చేయలేనని గ్రహించినప్పుడు, అప్పుడు దేవుని ఎదుట నేను ఒప్పుకుని చెబుతాను, "దేవా నేను పూర్తిగా బలహీనునిగా నీ ఎదుట ఉన్నాను. నాకు నేనుగా నీకప్పగించుకుంటున్నాను". మరియు "ప్రభువా, నా నుండి నీవాసించేది నాలో నీవు చేస్తావా అని అంటాను", అదెప్పుడంటే యేసు క్రీస్తులో ఇప్పటికే మనము కలిగియున్న సమస్తమును గ్రహించుకున్నప్పుడు జరుగుతుంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది ఇప్పుడు మనము ఒకే విరామం తీసుకోనున్నాము. మనము తిరిగి వచ్చిన తర్వాత, మీరు "మనము కుమారులముగా దత్తత చేయబడి యున్నామనే మాటతో" మరియు అది మనకెందుకంత భద్రత నిస్తుందో చెప్పే మాటతో తిరిగి ప్రారంభించమని అడుగుతున్నాను, సరేనా. ప్రాయులారా, మీరిది పోగొట్టుకోవాలనుకోవడము లేదు. చూస్తూనే ఉండండి, వెంటనే వచ్చేస్తాను.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది, తిరిగి వచ్చేసాము. మనము డా. వైనే బార్బర్ తో మాట్లాడుతున్నాము, మరియు మనము క్రైస్తవులను గురించి మాట్లాడుతున్నాము, మనందరమూ, మనము శరీరముతో పోరాడుతున్నాము. అనేక సార్లు మన స్వశక్తి ఆధారముగా క్రైస్తవ జీవితమును జీవిచడానికి యత్నిస్తాము, అయితే పూర్తిగా ఓడిపోతుంటాము. మరియు మనమేమి చేస్తున్నామంటే, మన జీవితములో క్రీస్తు శక్తి నివసించులాగున విజయనివ్వడానికి దేవుడు నిజముగా మనకనుగ్రహించినది ఏమిటనే విషయమును లేఖనములో నుండి చూడనై యున్నాము. మరియు మీరు మాట్లాడుతున్న వచనము దగ్గర ముగించాలనుకుంటున్నాను. "తనకు కుమారులనుగా స్వీకరించుటకై,మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని" మరొక సారి "దత్తత" అనే ఆపదము. దానిని మీరు త్వరగా దానిని చూస్తున్నారు. అదెందుకు మనకథ భద్రతనిస్తుంది?

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, మీకు తెలుసా, విశ్వాసిగా మారిని వ్యక్తిని గురించి రెండు పదాలున్నవి. ఒకటమంటే, "పైనుండి జన్మించుట", కనుక ఇక్కడొక జన్మ ఉన్నది. కాని ఇక్కడున్నది దత్తత తీసుకోవడము. మరియు ఆయనిక్కడ దత్తతనే పదమును వాడటానికి కారణమేమనుకుంటున్నానంటే, అతడెందుకంత గట్టిగా ఈ పదమును వాడాడు, అదెందుకంతే ఆ ఆచారములలో, నీవొక వ్యక్తిని దత్తత తీసుకుంటే నీ బిడ్డ కాదని ఎప్పటికీ చెప్పలేవు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : రోములో.

డా. వైనే ఏ. బార్బర్: రోములో. వారికిది అర్థమౌతుంది. ఎఫెసీ్స ఒక రోమాలోని ఒక ప్రాంతము, కనుక పౌలు ఇక్కడ చెబుతున్నది వారికి అర్థమయింది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును. ఒక్కసారి రోమీయుడెవరైనా ఒక బిడ్డను దత్తత తీసుకుంటే, అతని జీవిత కాలమంతా నీవతనిని విడిచిపెట్టలేవు.

డా. వైనే ఏ. బార్బర్: అది నిజమే.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : ఏ కారణము చేతనైనా.

డా. వైనే ఏ. బార్బర్: అది నిజమే. మనమెలా ఎన్నిక చేయబడ్డామో కొద్దిగా చూపించడానికి, నా ఉద్దేశము, ఆయనెలా ఎన్నిక చేసుకున్నాడు, ఎలా అంగీకరించాడు- "ఎన్నిక చేయుటనే" పదము, ఆ పదము వాడటము నాకిష్టములేదు- ఆయన కుటుంబములో ఒక బాగమగుటకు ఆయనెలా ఒప్పుకుంటున్నాడు. ఒక చిన్న పాట నా కెంతో నచ్చింది, "నేను దేవుని కుటుంబములో భాగమైనందుకు నేనెంతో సంతోషిస్తున్నాను", మీకు తెలుసా, మరియు అన్నిసార్లు మనమెలా ఆ పాట పాడగలము, కాని మీరు దేవుని కుటుంబములోని వారని మీరర్థము చేసుకున్నారా? నిజానికి, యేసు మన అన్నయ్య. మనము దేవుని కుటుంబములోని భాగమై యున్నాము. మరియు ఆయన మొదటి కుమారుడు. కనుక మనయెడల దేవుని ప్రేమ అద్భుతమైన దృశ్యముగా ఉంటుంది. నిజముగా చెప్పాలనుకుంటే, ఆయన నాల్గవ వచనంలో చెబుతున్నాడు, "దయాసంకల్పముచొప్పున, కుమారులనుగా స్వీకరించుటకై,మనలను ముందుగా నిర్ణయించుకొనెను". కనుక అది ఆయన ప్రేమను బట్టియే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఆ ప్రేమను గురించి మాట్లాడుకుందాము. ఈ వాక్యభాగములో ప్రేమ అనేకసార్లు కనబడుతుంది.

**డా. వైనే ఏ. బార్బర్:** అవును కనబడుతుంది. ప్రత్యేకముగా నాల్గవ అధ్యాయములో ప్రార్థనలో, అదెందుకనగా ఆయన ప్రేమను అధముచేసుకోడానికి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : దాని గురించి మాట్లాడుకుందాము. ఆయనేమి చెబుతున్నాడు? మొదటిగా, అది చదవండి.

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, మూడవ అధ్యాయంలో చెబుతున్నాడు, క్రిందికి వచ్చి చూస్తే అతడంటున్నాడు, "క్రీస్తు మీ హృదయములలో విశ్వాసముద్వారా నివసించునట్లుగాను, ప్రేమయందు వేరు పారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడ దాని వెడల్పు పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును"- ఇదిక్కడ వివరించలేను - మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగుటకు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అది వివరించండి.

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, నేను ప్రేమించబడుతున్నాననే నిజాము, మనము చేసే సమస్తమునూ ప్రేరేపిస్తుంది నీకు తెలుసా. ఇదంతా దేవుని ప్రేమ వలననే. ఇది అపరాధము వలననే, లేక అవమానము వలననో; లేక మిగిలిన వాటి దేనివలన కాదు. ఒక్కసారి మనము క్రీస్తును అంగీకరిస్తే, ఆ దేవుని ప్రేమ, మనము చేసే ప్రతివాటినీ ప్రేరేపిస్తుంది. మనము చేసే ప్రతి వాటినీ, మనము చేయడానికి కారణము

మనమాయణ చేత ప్రేమించబడుతున్నామని తెలుసుకొనుటవలన. మనలను దేవుడు ప్రేమించునట్లు చేసుకోడానికి మనము వీటిని చేయడములేదు, దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు కనుక మనము చేస్తున్న వాటిని చేస్తున్నాము. దేవుని సంతోష పెట్టడానికి మనము వీటిని చేయడములేదు. ఆయన ఇప్పటికే క్రీస్తునందు మనయెడల సంతోషపడియున్నాడు. కనుక ఇది జీవితము యెడల మన వైఖరంతటినీ మార్చివేస్తుంది.

మరియు రోమా పత్రిక రెండవ అధ్యాయం నాల్గవ వచనంలో, ఒక వ్యక్తిని మారుమనస్సునకు నడిపించేది దేవునియొక్క మంచితనమే నని అతనంటున్నాడు. కనుకనే ఆ ప్రేమ నాకెంతో ప్రాముఖ్యమైనది, నన్ను పూర్ణమైన ప్రేమితో ప్రేమించే ఒకరు నాకొరకు ఉన్నారు. మీకు తెలుసా, నా కొక తల్లి లేక తండ్రి యుండవచ్చు కాని వారు ఇలా పరిపూర్ణ ప్రేమను చూపించక పోవచ్చు మరియు వారెవ్వరూ చూపించలేరు. కాని నన్ను పూర్ణముగా ప్రేమించగల పరలోకపు తండ్రియున్నారు, మరియు ఆయన తన కుమారుడైన యేసు ద్వారా నన్ను ప్రేమించాడు, మరియు ఆయన కుమారుడు నాలో నివసించుటకు వచ్చెను. నేను అన్ని సమయములలో ఆయన యొక్క ప్రేమను పొందుకొందును. మరియు ఇది ఒక విశ్వాసిగా ఎంతగా ఓటమిని చవి చూసినా అర్ధము చేసుకోవడము కష్టము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది, వైనే, అది అత్యద్భుతము. కాని ఇది మనము దత్తత తీసుకోబడినామనే కాక ముద్రించబడినామని కూడా చెబుతున్నది. ఇప్పుడది వివరించండి.

**డా. వైనే ఏ. బార్బర్:** సరే, అంటే మనము భద్రము చేయబడినాము. ఆయన "క్రీస్తునందని" ఎఫెసీ ఒకటి పదమూడులో చెబుతున్నాడు. "మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు

విశ్వాసముంచిరి", ఇక్కడ విశ్వాసులతో మాట్లాడుతున్నాడు, "వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి." పరిశుద్ధాత్మ మనపై ఆయన ముద్రగా ఉంది మనలను ముద్రించినది. ఇప్పుడు, మనమెంతకాలము ముద్రించబడినాము? మన రక్షణను కోల్పోతామని నమ్మేవారు కొందరు ఉన్నారు. నిజమా? అయితే నాల్గవ అధ్యాయము 30 వచనంలో, "దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి;" ఇది చూడండి, "విమోచనదినమువరకు ఆయనయందు మీరు ముద్రింపబడి యున్నారు." ఇప్పుడు, ఆయన విశ్వాసులతో మాట్లాడుతున్నాడు. వారిది వరకే పాప శాపమునుడి విడిపించబడినారు; మరియు పాప శక్తి నుండి నిత్యమూ విడిపించబడుతున్నారు; అయితే ఒకరోజు మనము పూర్తిగా పాపము లేని స్థలమునకు కొనిపోబడనై యున్నాము. అదెప్పుడంటే మనము ఆయనతో పొందుటకు కొనిపోబడిన సమయమున. కనుక వాటన్నిటికొరకు ఆయన మనలను ముద్రించాడు. నా ఉద్దేశము, అదే భద్రపర్చుట. మీ స్వశక్తితో మీరెప్పటికీ అక్కడికి చేరుకోలేరు.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మంచిది, మనకింకా కొన్ని నిమిషాలే మిగిలున్నవి. మనము మాట్లాడుతున్న విషయాలను ఒక్కటొక్కటిగా వివరించండి, అప్పుడు ఇంటియొద్ద నుండి ఈ కార్యక్రమాన్ని చూస్తున్న మన ప్రియులు వాటిని తమ జీవితములలో అన్వయించుకో గలరు.

**డా. వైనే ఏ. బార్బర్:** సరే, దీనికి సమాధానము ఎఫెస్సీ మూడులో ఉన్న ప్రార్థనలో ఉన్నది. 16 వచనంలో, "మీరు అంతరంగ పురుషునియందు శక్తికలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడునట్లుగాను,క్రీస్తు మీ హృదయములలో విశ్వాసముద్వారా నివసించునట్లుగాను,". - ఇప్పుడు ప్రపంచములో ఈ అంతరంగ పురుషుడు ఎక్కడ ఉన్నాడు? - "తన మహిమైశ్వ ర్యముచొప్పున మీకు దయచేయును". కనుక ఆయన మనము చేసే సమస్తమును కేంద్ర స్థానమైన హృదయమును అంతరంగ పురుషునిగా పోల్చుతున్నాడు. మన

జీవితమును అదుపుచేయగల స్థలమిది. ప్రతీది దీనిచుట్టూనే తిరిగుతుంది. "మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరు పారి స్థిరపడివలెను". కనుక విశ్వాసముద్వారా క్రీస్తు మీ హృదయములలో నివసించునట్లు చేయుట. మరియు కటోయికేయో అనే పదానికి అర్థము ఆయన తన ఇంటిలో ఉన్నట్లుగా భావించుకొనులాగున చేయుట.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును, దీనిని గురించి మరింతగా వచ్చే వారం చర్చించనున్నాము. నీవిది క్రీస్తుతో ప్రారంభించినప్పుడు నీవు దానిని కచ్చితముగా చేయలేదని నా ఉద్దేశము. మనమింకా దానిని కచ్చితముగా చేయలేము కదా. ఈ వాగ్దానముల ప్రకారము ప్రతిరోజు జీవించడమెలానో మాట్లాడండి.

డా. వైనే ఏ. బార్బర్: మొదటిగా, నీవు చేయలేనిది మొదట అంగీకరించుట. క్రీస్తు లేకుంటే మీరేమీ చేయలేరని నిత్యమూ గ్రహించుట. తర్వాత ఆయనకు మాత్రమే అవునని చెప్పట నేర్చుకోవడము. ఇప్పుడు, జాస్, నేనాయన వాక్యమును అనుసరించకుంటే ఆయనకు అవునని చెప్పలేను. కాని మొదటిగా క్రీస్తువంటి మనస్సుండాలి, దానిని సంపాదించుకోగలిగిన ఒకేఒక మార్గము వాక్యమును గ్రహించుట. కనుక ఎవరైతే కష్టపడుతున్నారో ఓడిపోతున్నారో వారిని ఎఫెస్సీ పత్రికను చదవ మంటున్నాను. ఆ ప్రార్థనతో ప్రారంభించండి మరియు దానిని అర్థము చేసుకుని లేఖనముల ఆధారముగా నేర్చుకోవలసినది, "అవును ప్రభువా, అవును ప్రభువా, అవును, అవును ప్రభువా". ఆయనకు అవునని చెప్పుట నేర్చుకొనుట అసలైన ముఖ్య విషయము. మీరు మొదలుపెట్టినప్పుడు తప్పకుండా ఆ విషయాలలో మీరు ఓడిపోతారు కాని మీరు ఓడిపోయినా స్థలమును తిరిగి తిరిగి వచ్చినప్పుడు ఆయనకు అవునని చెప్పుటను మీరు నేర్చుకోగలుగుతారు.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : అవును, దేవుని వాక్యమును లోబడుటకు మీరిచ్చే ప్రాధాన్యత నాకెంతో నచ్చింది. మరొక మాటలో, "ప్రభువా నేర్పించుమనే" తెరువబడిన హృదయముతో ఆయన యొద్దకు వస్తే, అప్పుడు బైబిలు బల్లపై నుండి కిందికి దూకి నీ పాదములను కరుస్తుంది. దానర్ధము అదింకా సజీవమైనది; అది నిజముగా నీతో మాట్లాడగలిగినది, సరేనా. కేవలము ఈ వచనమును తీసుకుని చెప్పండి, "ప్రభువా, దీనితో ఇక్కడే నేను కష్టపడుతున్నాను. కాని నాలో పనిచేయుట ప్రారంభించండి. నా ఆశలను మార్చుట ప్రారంభించండి; మరియు ప్రభువా ఈ విషయములో నీకు లోబడాలనుకుంటున్నాను. దీనిలో నాలోనుండి మీరు జీవించండి".

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మరొక్క సారి, అనుభవంలో నుండి దేవుడు నిన్ను మార్చుటను చూడనై యున్నారు, సరేనా. నా ఉద్దేశము, ఏవైతే మీరు అసాధ్యమైనవని అనుకుంటున్నావా మరియు ఇంకా అసాధ్యముగా నీకు కనిపించే విషయాలలో "ప్రభువా నాలో పనిచేయుట ప్రారంబించండని" చెప్పండి. మరియు అద్భుతమైన రీతిలో దేవుడలాంటి ప్రార్ధనలు జవాబిస్తాడు, అంతగా మనలను ప్రేమిస్తున్నాడాయన. ఒక తండ్రి తన పిల్లలతో మాట్లాడినట్లుగా ఉంటుందది. "ఇదిగో, అది చేయుటకు నేను సహాయం చేస్తాను".

డా. వైనే ఏ. బార్బర్: కచ్చితంగా.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : సరే, మంచిది. ఇప్పుడు, ప్రియులారా, ఇప్పుడు మాట్లాడుతున్న విషయములను వచ్చే వారంలో మేము వివరించనై యున్నాము, సౌలభ్యముగా, యేసు మీ హృదయములో స్వంత ఇంటిలో ఉన్నట్లుగా భావించునట్లుగా చేయుటెలా, సరేనా. ఆయనను సాకర్యవంతముగా ఎలా ఉంచగలవు? కనుక మీరు తప్పక వచ్చేవారం చూస్తారనుకుంటున్నాను.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**